లోకం పోకడ



మరో 3 రోజులు వర్షాలు

హైదరాబాద్, నవంబర్ 24 (నమస్తే తెలంగాణ): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో రానున్న మూడు రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొన్నది. తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ (టీఎస్‌డీపీఎస్) గణాంకాల ప్రకారం.. గురువారం సాయంత్రం 7 గంటల వరకు చాంద్రాయణగుట్టలో 6.8 మి.మీ, రాజేంద్రగనగర్‌లో 5.5, నగరంలో మిగిలిన ప్రాంతాల్లో కూడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడ్డాయి. రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో ఓ మోస్తరు వర్షపాతం నమోదైంది. మహబూబాబాద్ జిల్లాలో 4.8 సెం.మీ, యాదాద్రిలో 3.9 సెం.మీ వర్షపాతం నమోదైందని గణాంకాలు చెబుతున్నాయి. ఐఎండీ కూడా రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలో తగ్గుదలని అంచనా వేసింది. దీని ప్రకారం కనిష్ఠ ఉష్ణోగ్రతలు 19 డిగ్రీల సెల్సియస్‌గా ఉండే అవకాశం ఉంది.

చలి వణుకు

	కనిష్ఠం	గరిష్ఠం
నల్లగొండ	19.4°c	28.8°c
మెదక్	19.5°c	30.2°c
ఆదిలాబాద్	19.8°c	34.8°c
రంగారెడ్డి	20.3°c	29.7°c
హైదరాబాద్	20.9°c	26.6°c
నిజామాబాద్	21.5°c	30.0°c
కరీంనగర్	22.0°c	26.0°c
వరంగల్	22.0°c	29.0°c
మహబూబ్‌నగర్	22.2°c	27.6°c
ఖమ్మం	23.0°c	31.0°c

నిపుణ

విద్య, ఉద్యోగ సమాచారం

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో..

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 22
- పోస్టులు: ప్రొఫెసర్/అసోసియేట్ ప్రొఫెసర్
- సబ్జెక్టులు: మ్యాథ్స్ అండ్ స్టాటిస్టిక్స్, ఫిజిక్స్, ఆంత్రోపాలజీ, మేనేజ్‌మెంట్ స్టడీస్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: డిసెంబర్ 7
- వెబ్‌సైట్:https://uohyd.ac.in

డీఆర్‌డీవోలో..

హైదరాబాద్‌లోని డిఫెన్స్ రీసెర్చ్ & డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీవో)లో కాంట్రాక్టు ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 11
- పోస్టులు: ప్రాజెక్ట్ స్టోర్ ఆఫీసర్, ప్రాజెక్ట్ సీనియర్ అడ్మిన్ అసిస్టెంట్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: డిసెంబర్ 15
- వెబ్‌సైట్: https://www.drdo.gov.in

ఐయూసీఏఏలో...

పుణెలోని ఇంటర్-యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ (ఐయూసీఏఏ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 3
- పోస్టులు: పర్సనల్ అసిస్టెంట్, సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్, అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్
- దరఖాస్తు, చివరితేదీ తదితర వివరాల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు
- వెబ్‌సైట్: http://www.iucaa.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- బయాలజీ, పాలిటీ (గ్రూప్స్), నీట్-ఐఐటీ మ్యాథమెటిక్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

బీఆర్‌ఎస్ గెలుపు పక్కా

- **68 సీట్లతో గులాబీ పార్టీ గుబాళింపు**
- **హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ రికార్డు ఖాయం**
- **కేసీఆర్ విజనరీకే తెలంగాణ ప్రజల పట్టం**
- **40 శాతానికి పైగా ప్రజలు బీఆర్‌ఎస్‌తోనే**
- **దరిదాపుల్లోకూడా లేని జాతీయపార్టీలు**
- **తెలంగాణ జర్నలిస్టుల ఫోరం సర్వేలో వెల్లడి**

టీజేఎఫ్ సర్వే వివరాలు

పార్టీ	రాబోయే అసెంబ్లీ సీట్లు
బీఆర్ఎస్	64 -68
కాంగ్రెస్	34 -38
ఎంఐఎం	6-7
బీఎస్పీ	1-2
ఇతరులు	1-2

హైదరాబాద్, నవంబర్ 24 (నమస్తే తెలంగాణ): ఇప్పటిదాకా వెలువడిన సర్వేలు ఏవైనా బీఆర్‌ఎస్‌దే విజయం.. తెలంగాణలో ఎగిరేది గులాబీ జెండానే అని స్పష్టం చేశాయి. ఇప్పుడు తాజాగా మరో సర్వేకూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. 'బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ పక్కా' అని తేల్చేసింది. ఈ నెల 30న రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీ విజయం సాధించబోతున్నది? ఎవరికి ఎన్ని సీట్లు రాబోతున్నవి? తదితర అంశాలపై తెలంగాణవ్యాప్తంగా తెలంగాణ జర్నలిస్టుల ఫోరం (టీజేఎఫ్) సర్వే చేపట్టింది. ఈ బృందం రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ప్రజల అభిప్రాయాలు సేకరించింది. అంశాల వారీగా క్షేత్రస్థాయిలో పలు వివరాలు సేకరించి, అన్ని విషయాలను క్రోడీకరించి తుది నివేదికను రూపొందించింది. బీఆర్‌ఎస్ పార్టీ మరోసారి హ్యాట్రిక్ విజయాన్ని సాధించబోతున్నదని సర్వేలో తేలింది.

40శాతం మంది కేసీఆర్‌కే మద్దతు

తెలంగాణ ప్రజలు బీఆర్‌ఎస్‌వైపే ఉన్నారని సర్వేలో తేలింది. 64 నుంచి 68 సీట్లతో బీఆర్‌ఎస్ విజయ దుందుభి మోగించనున్నదని వెల్లడైంది. రాష్ట్రవ్యాప్తంగా 40 శాతానికిపైగా బీఆర్‌ఎస్ పార్టీ, సీఎం కేసీఆర్ విజనరీని కోరుకుంటున్నట్టు తేలింది. అధికారంలోకి రాబోతున్నామని పగటి కలలు కంటున్న కాంగ్రెస్ పార్టీ 34 నుంచి 38 సీట్లకే పరిమితం అవుతుందని వెల్లడైంది. బీజేపీ పార్టీ సింగిల్ డిజిట్‌లోపు సీట్లనే గెలుస్తుందని, కేవలం 5 నుంచి 6 సీట్లకే పరిమితం అవుతుందని సర్వేలో తేలింది. ఎంఐఎం ఎప్పటిలాగే 6 నుంచి 7 సీట్లలో విజయం సాధించబోతున్నదని, బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) 1 నుంచి 2 సీట్లకు పరిమితం అవుతుందని వెల్లడయ్యింది. రాష్ట్రవ్యాప్తంగా 1 నుంచి 2 సీట్లలో ఇండిపెండెంట్ అభ్యర్థులు గెలిచే అవకాశం ఉన్నదని టీజేఎఫ్ సర్వే స్పష్టం చేసింది.

మే 26న జేఈఈ అడ్వాన్స్‌డ్

- **షెడ్యూల్ విడుదల**
- **మే 6 వరకు ఫీజు చెల్లించొచ్చు**
- **ఐఐటీ మద్రాస్ నిర్వహణ**

హైదరాబాద్, నవంబర్ 24 (నమస్తే తెలంగాణ) : జేఈఈ అడ్వాన్స్‌డ్ షెడ్యూల్ విడుదలైంది. ఐఐటీల్లో ప్రవేశాలకు ఈ పరీక్షను వచ్చే ఏడాది మే 26న రెండు సెషన్లలో నిర్వహించనున్నట్టు ఐఐటీ మద్రాస్ తెలిపింది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్ష ఉంటుందని వివరించింది. పరీక్ష దరఖాస్తు ప్రక్రియ 2024 ఏప్రిల్ 21 నుంచి ఏప్రిల్ 30 వరకు కొనసాగనున్నదని వెల్లడించింది. దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు మే 6 వరకు ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించవచ్చని పేర్కొన్నది. 2024 మే 17 నుంచి అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించింది. రెస్పాన్స్‌షీట్లను మే 31న వెబ్‌సైట్‌లో పొందుపరచనుండగా, ప్రాథమిక 'కీ'ని జూన్ 2, తుది 'కీ'ని జూన్ 9న విడుదల చేస్తారు. జూన్ 9నే జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలను విడుదల చేస్తారు. జేఈఈ మెయిన్-2024 లో క్వాలిఫై అయిన అభ్యర్థులు అడ్వాన్స్‌డ్ రాయడానికి అర్హులు. జేఈఈ మెయిన్ దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 30న ముగియనున్నది. జేఈఈ మెయిన్ పేపర్-1 వచ్చే ఏడాది జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు, పేపర్-2 ఏప్రిల్ 1 నుంచి ఏప్రిల్ 15వరకు నిర్వహిస్తారు. ఫిబ్రవరి 12న ఫలితాలు ప్రకటిస్తారు. జోసా కౌన్సెలింగ్ ప్రక్రియ జూన్ 10 నుంచి ప్రారంభంకానున్నది.

జేఈఈ అడ్వాన్స్‌డ్ షెడ్యూల్ (2024 సంవత్సరంలో)

దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం	ఏప్రిల్ 21
దరఖాస్తులకు తుది గడువు	ఏప్రిల్ 30
అడ్మిట్‌కార్డుల డౌన్‌లోడింగ్	మే 17
పరీక్షా తేదీ	మే 26
ఫలితాల ప్రకటన	జూన్ 9
జోసా కౌన్సెలింగ్ ప్రారంభం	జూన్ 10

428 పోలింగ్ కేంద్రాల్లో 300లోపు ఓటర్లు

హైదరాబాద్, నవంబర్ 24 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఓటరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ఎన్నికల సంఘం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. తక్కువ మంది ఓటర్లున్నా సమీపంలోనే ఓటు వేసే సదుపాయాన్ని కల్పించింది. అటవీ, గిరిజన, ఆదివాసీ ప్రాంతాల్లో ఎక్కువ సంఖ్యలో కేంద్రాలను ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో 3.26 కోట్ల మంది ఓటర్ల కోసం 35,655 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా సగటున 1,500 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 30 మంది నుంచి 300 మంది ఓటర్లు ఉన్నచోట్ల 428 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు.

ఒక ఏజెంట్.. ఇద్దరు రిలీవర్ ఏజెంట్లు

- **అభ్యర్థి తరపున పోలింగ్‌కేంద్రంలోకి అనుమతి**
- **పోలింగ్ రోజు ప్రిసైడింగ్ అధికారిదే కీలకపాత్ర**

హైదరాబాద్, నవంబర్ 24 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు ఈ నెల 30న పోలింగ్ జరుగనున్నది. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం ఏర్పాట్లు పూర్తి చేస్తున్నది. పోలింగ్ కేంద్రంలో ఎలాంటి నిబంధనలు పాటించాలనే దానిపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. ఓటు వేసే రోజున ప్రిసైడింగ్ ఆఫీసర్(పీవో) కీలక పాత్ర పోషించనున్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఏజెంట్లకు అనుమానాలు, సందేహాలకు పీవోనే సరైన సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. పీవోలుగా దాదాపు గెజిటెడ్ అధికారులనే నియమించారు. వారికి ఈవీఎంల ఏర్పాటు, సీల్ చేయటం, మాక్ పోలింగ్, ఇతరత్రా వాటిపై సమగ్రంగా వివరించారు. టెండర్ ఓటు, చాలెంజ్ ఓటుపై మరింత అవగాహన కల్పించారు. ఒక అభ్యర్థి ఒక పోలింగ్ స్టేషన్‌కు ఒక ఏజెంట్, ఇద్దరు రిలీవర్ ఏజెంట్లను నియమించుకోవచ్చని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరం వరకు ఎన్నికల ప్రచారం చేయడానికి వీల్లేదని స్పష్టం చేశారు.

ఏపీలోని తెలంగాణ ఓటర్లకు శుభవార్త

- ***30న వేతనంతో కూడిన సెలవు***

హైదరాబాద్, నవంబర్ 24 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో ఏపీ ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకున్నది. తెలంగాణలో ఓటర్లుగా ఉండి ఏపీలోని పనిచేస్తున్న వారు ఓటుహక్కు వినియోగించుకునేందుకు 30న వేతనంతో కూడిన సెలవును మంజూరు చేసింది. ఈ మేరకు ఏపీ ఎన్నికల సంఘం సీఈవో ముఖేశ్‌కుమార్ మీనా శుక్రవారం జారీ చేశారు.

బర్రెలక్కకు రక్షణ కల్పించండి

- **పోలీసులకు హైకోర్టు ఉత్తర్వులు**

హైదరాబాద్, నవంబర్ 24 (నమస్తే తెలంగాణ): నాగర్‌కర్నూలు జిల్లా కొల్లాపూర్ అసెంబ్లీ స్వతంత్ర అభ్యర్థి కర్నె శిరీష అలియాస్ బర్రెలక్కకు రక్షణ కల్పించాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. ఎన్నికలు ముగిసే వరకు గన్‌మన్‌తో రక్షణ కల్పించాలని శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. బర్రెలక్క నిర్వహించే పాదయాత్రలు, సభలకు పోలీసు రక్షణ ఏర్పాటు చేయాలని సూచించింది. తన ఎన్నికల ప్రచారానికి పోలీసుల రక్షణ కల్పించాలని కోరుతూ బర్రెలక్క దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి ధర్మాసనం శుక్రవారం విచారించింది. పిటిషనర్‌కు గెలుపు అవకాశాలున్నాయని, పోలీసుల రక్షణ లేకపోవడం వల్ల గుర్తుతెలియని వ్యక్తులు ప్రచారానికి అడ్డంకులు కల్పిస్తున్నారని సీనియర్ న్యాయవాది సీ రఘు తెలిపారు. ఇటీవల ఆమె సోదరుడిపై కొందరు దాడి చేసి బెదిరించారని వెల్లడించారు. ఈ వ్యవహారంపై పోలీసు కేసు నమోదైందని తెలిపారు. వాదనల తర్వాత హైకోర్టు, ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్థులకు పోలీసులు రక్షణ కల్పించాలని ఆదేశించింది.

ఉద్యమ నేత పురుషోత్తం మృతి

పురుషోత్తం గుప్తా (ఫైల్)

అబిడ్స్, నవంబర్ 24: తొలి మలిదశ ఉద్యమ నాయకుడు, బీఆర్‌ఎస్ సీనియర్ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు పీ పురుషోత్తం గుప్తా అనారోగ్యంతో శుక్రవారం ఉదయం దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందారు. దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన ఈయన 1969న తొలిదశ ఉద్యమంలో పాలుపంచుకున్నారు. 2001లో బీఆర్‌ఎస్‌లో చేరి పార్టీ పటిష్టతకు కృషి చేశారు. ఈయన కోడలు మమతాసంతోష్ గుప్తా 2014లో గన్‌ఫౌండ్రి డివిజన్ కార్పొరేటర్‌గా విజయం సాధించారు. ఆయన కుమారుడు సంతోష్‌గుప్తా బీఆర్‌ఎస్‌లో కొనసాగుతున్నారు. పురుషోత్తం మృతదేహాన్ని దిల్‌సుఖ్‌నగర్‌లోని ఆయన నివాసానికి తరలించగా, బీఆర్‌ఎస్ నాయకులు, వివిధ పార్టీల నాయకులు సందర్శించి, మమతాసంతోష్‌గుప్తాను పరామర్శించారు. అనంతరం పురుషోత్తం గుప్తా పార్థివదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.

96 లక్షల నగదు స్వాధీనం

కందుకూరులో 35 లక్షలు..
హైదరాబాద్‌లో 61 లక్షలు

హైదరాబాద్ సిటీబ్యూరో, కందుకూరు. నవంబర్ 24: (నమస్తే తెలంగాణ): ఎన్నికల తనిఖీల్లో భాగంగా శుక్రవారం 96 లక్షల నగదు పట్టుబడింది. హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ ఎస్వోటీ పోలీసులు కందుకూరు ఠాణా పరిధిలోని ఫార్మాసిటీ రోడ్డులో కారును తనిఖీ చేయగా, రూ.35 లక్షల నోట్ల కట్టలు దొరికాయి. వీటిని నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తికి తరలిస్తున్నట్టు తెలిసింది. స్వాధీనం చేసుకున్న నోట్ల కట్టలను కందుకూరు పోలీసులకు అప్పగించారు. డబ్బులు తరలిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. ఇవి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి చెందినవిగా అనుమానిస్తున్నారు. హైదరాబాద్ జిల్లావ్యాప్తంగా శుక్రవారం రూ.61,28,688 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటి వరకు రూ.62,84,99,310 నగదును సీజ్ చేసినట్టు ఎన్నికల అధికారి రొనాల్డ్ రోస్ తెలిపారు. 841 ఎఫ్ఐఆర్‌లు, 4,120 నక్కాస్ ఆపరేషన్స్, కోడ్ ఉల్లంఘన కింద రెండు కేసులు నమోదు చేసినట్టు పేర్కొన్నారు. వాహనాల దుర్వినియోగంపై నాలుగు కేసులు నమోదు చేసినట్టు వివరించారు.

కారులో కాలిన నోట్లు

ఖిలావరంగల్, నవంబర్ 24: వరంగల్‌లోని బొల్లికుంట క్రాస్ రోడ్డు సమీపంలో ఓ కారులో తరలిస్తున్న నగదు కాలిపోయింది. గుర్తు తెలియని వ్యక్తులు కారు బానెట్‌లో డబ్బు సంచులు తరలిస్తుండగా, బొల్లికుంటకు రాగానే కారులో మంటలు వచ్చాయి. డ్రైవర్ కారును ఆపేసి పరారయ్యాడు. మరో కారులో వచ్చిన వ్యక్తి కాలిపోతున్న నోట్ల సంచిని తీసుకొని వెళ్లిపోయాడు. ఘటనా స్థలాన్ని వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ పరిశీలించారు. కారును మామునూరు ఠాణాకు తరలించారు. ఇదే విషయంపై పోలీసులను వివరణ కోరగా స్పందించలేదు.

నాయకులపై కేసుల వివరాలివ్వండి: హైకోర్టు

హైదరాబాద్, నవంబర్ 24, (నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా కోర్టుల్లో నేతలపై ఉన్న కేసుల వివరాలను సమర్పించాలని హైకోర్టు రిజిస్ట్రీకి శుక్రవారం హైకోర్టు ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సుమోటో పిటిషన్‌గా హైకోర్టు స్వీకరించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ టీ వినోద్‌కుమార్‌తో కూడిన ప్రత్యేక ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. నేరాల తీవ్రత ఆధారంగా కేసుల జాబితా ఇవ్వాలని, జిల్లా కోర్టులతోపాటు హైకోర్టులో ఎమ్మెల్యేలు, ఎంపీలపై ఉన్న కేసుల వివరాలను అందజేయాలని కేసుల విచారణ దశ స్పష్టం చేస్తూ రెండు వారాల్లో సమగ్ర వివరాలు సమర్పించాలని ఆదేశించింది. ప్రజాప్రతినిధిపై ఉన్న కేసుల విచారణకు ఏర్పాటైన ప్రత్యేక కోర్టులు ఎమ్మెల్యేలు, ఎంపీలకు ఉరి, యావజ్జీవ శిక్ష పడే కేసులకు మొదటి ప్రాధాన్యం, ఐదేండ్లు అంతకంటే ఎక్కువ శిక్ష పడే కేసులకు ఆ తర్వాత విచారణకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నది. ప్రత్యేక కారణాలు ఉంటేనే కేసుల విచారణ వాయిదాకు అనుమతి ఇవ్వాలని స్పష్టం చేసింది. జిల్లాల వారీగా, కేసులు ఏ సంవత్సరంలో నమోదయ్యాయో, ప్రొసీడింగ్స్ ఏ దశలో ఉన్నది వెబ్‌సైట్‌లో పొందుపరచాలని చెప్పింది. తెలంగాణాలో 2022 నాటికి 17 కేసులు ఉన్నాయని హైకోర్టు తరపు సీనియర్ న్యాయవాది జీ విద్యాసాగర్ తెలిపారు. వాస్తవ సంఖ్య తెలియాలంటే అన్ని కోర్టుల నుంచి వివరాలను తెప్పించాలని అన్నారు. రెండు వారాల గడువు మంజూరు చేస్తే పూర్తి వివరాలను అందజేస్తామని చెప్పడంతో అందుకు హైకోర్టు అనుమతించింది.

ఏసీబీకి చిక్కిన చింతలమానేపల్లి ఎస్ఐ, హోంగార్డు

- **20 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు**

పట్టుబడ్డ చింతలమానేపల్లి ఎస్ఐ వెంకటేశ్

చింతలమానేపల్లి, నవంబర్ 24 : వివాహిత అదృశ్యం కేసులో ఓ వ్యక్తిని తప్పించేందుకు లంచం తీసుకుంటున్న కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి పోలీస్‌స్టేషన్ ఎస్ఐ వెంకటేశ్, హోమ్‌గార్డు జనార్దన్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. చింతలమానేపల్లి మండల దిందా గ్రామానికి చెందిన ఓ వివాహిత కుటుంబ గొడవలతో గత నెల అక్టోబర్ 2న ఇంటి నుంచి వెళ్లింది. ఆమె మహారాష్ట్రలోని అహేరికి వెళ్లి రెండు రోజుల తర్వాత 4న తిరిగి ఇంటికి వచ్చింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులకు మహిళా కుటుంబీకులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆమె ఇంటి నుంచి వెళ్లేందుకు సహకరించాడని అదే గ్రామానికి చెందిన డోకె ప్రశాంత్ మీద కేసు నమోదు చేశారు. ఈ ఘటన తర్వాత ప్రశాంత్‌ను ఎస్ఐ వెంకటేశ్ డబ్బులు ఇవ్వాలని, లేదంటే జైలుకు పంపుతానని బెదిరించాడు. మొదట రూ. 70 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. అంత ఇవ్వలేనని వేడుకోగా.. చివరకు రూ. 20 వేలు ఇచ్చేందుకు ఒప్పుకున్నాడు. ఆ తర్వాత ప్రశాంత్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. శుక్రవారం డబ్బులు ఇస్తానని చెప్పడంతో ఎస్ఐ వెంకటేశ్ జీప్ డ్రైవర్, హోమ్‌గార్డు జనార్దన్ ప్రశాంత్ బంధువు ఇంటి వద్దకు చేరుకున్నారు. అక్కడ ప్రశాంత్ దగ్గర నుంచి డ్రైవర్ జనార్దన్ రూ.20 వేలు తీసుకుంటుండగా.. ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అతన్ని విచారించగా ఆ నగదు ఎస్ఐ వెంకటేశ్ తీసుకోమని చెప్పినట్లు అతడు తెలిపాడు. వెంటనే హోంగార్డును అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి అక్కడ ఎస్ఐ వెంకటేశ్‌ను లంచం గురించి ప్రశ్నించారు. లంచం తీసుకునేందుకు పంపిన విషయం ఒప్పుకోవడంతో ఎస్ఐ వెంకటేశ్, హోమ్‌గార్డు జనార్దన్‌ల మీద కేసు నమోదు చేసి కరీంనగర్ ఏసీబీ కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి చెప్పారు.

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 4.05PM
ఎఎంబి - గచ్చిబౌలి 7.45PM
ఎఎఎ - అమీర్‌పేట్ 7.15PM
లక్ష్మీకళ - మూసాపేట్ 2.40PM
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.25PM
ఫోరంమాల్ - కూకట్‌పల్లి 2.25PM
గలేరియా - పంజాగుట్ట 4.35PM
పివిఆర్ - ఎర్రమంజిల్ 3.50PM
పివిఆర్ - మూసారంబాగ్ 1.45PM
ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 1.40PM
ఐకాన్ - హైటెక్ సిటీ 1.35PM
ATRIUM మాల్ -గచ్చిబౌలి 2.15PM
ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 1.40PM
మంజీర మాల్ - కూకట్‌పల్లి 7.30PM
CCPL - మల్కాజ్‌గిరి 5.10PM
డి.ఎస్.ఎల్- ఉప్పల్ 11.00PM
మంత్రామాల్ - అత్తాపూర్ 2.40PM
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 2.30PM
మీరజ్ - ఐడిపిఎల్ 2.00PM
మీరజ్ - చందానగర్ 2.00PM
ప్లాటినమ్ - అమీర్‌పేట్ 1.15PM
ఎఎంఆర్ - మౌలాలి 11.15PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 7.30PM
ఎం.జె.ఆర్ - నారపల్లి 4.35PM
సినీప్లానెట్ - కొంపల్లి 4.40PM
ప్లాటినమ్ - గచ్చిబౌలి 3.00PM
జెపి - చందానగర్ 7.25PM
GLOBAL CINEMAS LLP

దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

శ్రీలక్ష్మి & ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,6.15
ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15
సాయిరామ్ 70 - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
తారకరామ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 1.20,8.35
ఆర్.కె - బంజారాహిల్స్ 4.10,10.40
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.15,7.40,10.50
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.10,4.55,10.40
ఫోరంమాల్ - కూకట్‌పల్లి 10.00,1.10,4.20,7.30,10.40
గలేరియా - పంజాగుట్ట 11.20,7.45,10.40
పివిఆర్ - ఎర్రమంజిల్ 11.10,4.55,10.40
పివిఆర్ - మూసారంబాగ్ 10.35,4.55,10.40
ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.35,4.05,10.40
ఐకాన్ - హైటెక్ సిటీ 11.25,7.40,10.50
ATRIUM మాల్ -గచ్చిబౌలి 10.15,7.40,10.50
ఎస్2 - మల్లాపూర్ 11.15,7.30,10.40
మంజీర మాల్ - కూకట్‌పల్లి 4.30,10.35
CCPL - మల్కాజ్‌గిరి 4.35,10.15
డి.ఎస్.ఎల్. - ఉప్పల్ 1.35,7.55
మంత్రామాల్ - అత్తాపూర్ 1.35,7.45,10.50
సుధ - శాలిబండ 1.30,7.40
ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.30,7.40,10.40
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.00,1.10,7.00,10.10
ఎం.పి.మాల్ - కాచిగూడ 1.30,7.15
సత్యనెక్లస్ మాల్స్ - కవాడిగూడ 10.00,1.10,7.00,10.10
అశోక - వై.జంక్షన్ 1.20,7.20,10.30
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40,11.00
మీరజ్ - ఐడిపిఎల్ 4.40,11.00
మీరజ్ - చందానగర్ 4.40,11.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 7.40,10.40
లక్ష్మీనరసింహ - మియాపూర్ 4.10,10.40
మౌలాలి 11.15,8.15,11.15
ప్లాటినమ్ - అమీర్‌పేట్ 11.00,4.30,10.30
ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.35,7.30
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.35,1.25,4.30,10.20
ఎం.జె.ఆర్ - నారపల్లి 1.20,7.30,10.40
జిపిఆర్ - కూకట్‌పల్లి 1.45,4.30,7.45
ఏషియన్‌రాధిక - కాప్రా 4.35,10.20
సినీప్లానెట్ - కొంపల్లి 10.40,1.25,7.25
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 1.15,7.30
అమీర్‌పేట్ 10.50,4.30,7.25,10.20
సికింద్రాబాద్ 1.50,7.50,10.20
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.15
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,6.30
ప్లాటినమ్ - గచ్చిబౌలి 10.00,12.45,5.45,10.30
చందానగర్ 10.30,1.35,7.30,10.25

వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
తాళ్కూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
భుజంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.00,2.00,6.00,9.00
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎంఎం ఎ/సి - కాటేదాన్ 2.30,9.30PM
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
కృష్ణసినిమాస్ - హాలియాబాద్ 11.00,2.00,6.00,9.00
మహేశ్వరి ఎ/సి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర ఎ/సి - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

వరంగల్ జిల్లా
రాధిక 70 ఎ/సి - వరంగల్
ఎస్2 ఎ/సి - వరంగల్
అమృత 70 ఎ/సి - హన్మకొండ
శ్రీదేవిమాల్ - హన్మకొండ
కృష్ణ కళామందిర్-జనగాం
ఊర్వశి ఎ/సి - భూపాలపల్లి
జయ డీలక్స్ ఎ/సి - పరకాల
లక్ష్మి 70 ఎ/సి - మర్రిపెడ
మహలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
విబికె మూవీమ్యాక్స్ - చేర్యాల
వెంకటేశ్వర - ఏటూరునాగారం
శ్రీలక్ష్మి 70 ఎ/సి - డోర్నకల్
సూర్య కళామందిర్ - నెక్కొండ
తిరుమల ఎ/సి - పాలకుర్తి
నారాయణ ఎ/సి - హసన్‌పర్తి
మెహర్‌రంగ ఎ/సి - పసర
భారతీయ ఎ/సి - వర్ధన్నపేట్
ఏషియన్ రామకృష్ణ - తొర్రూర్

ఖమ్మం జిల్లా
శ్రీతిరుమల - ఖమ్మం
పూర్ణ ఎ/సి - కొత్తగూడెం
కళాంజలి ఎ/సి - ఇల్లందు
రఘు పి.పి. ఎ/సి - చర్ల
వాసవి 70 ఎ/సి - వైరా
బాలాజీ ఎ/సి - దమ్మపేట్
శ్రీదుర్గ ఎ/సి - బోనకల్
లక్ష్మీనరసింహ - ఎన్కూర్
సాయిబాలాజీ - నేలకొండపల్లి
లక్ష్మీసినీప్లెక్స్ ఎ/సి - కల్లూర్
వెంకటరమణ ఎ/సి - తాళ్లాడ

కరీంనగర్ జిల్లా
మమత 70 ఎ/సి - కరీంనగర్
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ముక్త శ్రీనివాస - కరీంనగర్
శ్రీనివాస ఎ/సి - గోదావరిఖని
బాలాజీ 70 ఎ/సి - జగిత్యాల
విమల్ 70 ఎ/సి - సిరిసిల్ల
లక్ష్మి 70 ఎ/సి - మెట్‌పల్లి
శ్రీనివాస ఎ/సి - పెద్దపల్లి
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
వికెఎం ఎ/సి- హుస్నాబాద్
రాజశ్రీ సినిమా - రాయికల్
శ్రీనివాస ఎ/సి - చొప్పదండి
రామకృష్ణ - యెల్లారెడ్డిపేట్
శ్రీనివాస - రాజారాజంపల్లి
వెంకటేశ్వర ఎ/సి - కోహెడ

నిజామాబాద్ జిల్లా
విజయ్ - నిజామాబాద్
గీతా ఉషా ప్రసాద్ - నిజామాబాద్
పివిఆర్ వేణుమాల్ - నిజామాబాద్
పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్
వి.శాంతి ఎ/సి - కామారెడ్డి
పరమేశ్వర ఎ/సి - బిచుకుంద
సుదర్శన్ ఎ/సి - బీమ్‌గల్
వెంకటేశ్వర ఎ/సి - పిట్లం
వెంకటేశ్వర ఎ/సి - దర్పల్లి

మహబూబ్‌నగర్ జిల్లా
ఎడివి తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
పరమేశ్వరి ఎ/సి - షాద్‌నగర్
వివి మల్టీప్లెక్స్ - గద్వాల్
వెంకటేశ్వర - ఆమనగల్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
మనోహర్ - నారాయణపేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
అశోక 70 ఎ/సి - కల్వకుర్తి
శివసాయి 70 ఎ/సి - ఐజా
వెంకటేశ్వర ఎ/సి - కొల్లాపూర్
రాఘవేంద్ర ఎ/సి - మక్తల్
వెంకటేశ్వర ఎ/సి - పెబ్బేర్
శ్రీనివాస ఎ/సి - కడ్తాల్

నల్గొండ జిల్లా
నటరాజ్ - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
ఈశ్వర్ మూవీ మహల్ - సూర్యాపేట్
ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
విష్ణురామ్ సినిమాస్ - కోదాడ
వసుంధర ఎ/సి - భువనగిరి
మల్లీశ్వరి ఎ/సి - తిరుమలగిరి
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - మాల్
లక్ష్మి ఎ/సి - యాదగిరిగుట్ట
వెంకటేశ్వర ఎ/సి - వలిగొండ
వెంకటరమణ - నేరేడ్‌చర్ల
సత్యనారాయణ - చండూర్
విజయలక్ష్మి ఎ/సి - నాంపల్లి
MRR సాయిరామ్ - పోచంపల్లి
తారా సినిమా - మోత్కూర్
పద్మావతి పి.పి. - దామచర్ల

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి ఎ/సి - ఆదిలాబాద్
జెమిని ఎ/సి - మంచిర్యాల
శ్రీనివాస ఎ/సి - మంచిర్యాల
నారాయణ 70 ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
మహానంది - లక్షెట్టిపేట్
రాఘవేంద్ర ఎ/సి - జన్నారం
శ్రీశ్రీనివాస ఎ/సి - చెన్నూర్
శ్రీనివాస ఎ/సి - ఖనాపూర్

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ 70 ఎ/సి - మెదక్
వెంకటేశ్వర ఎ/సి - సిద్దిపేట్
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ ఎ/సి - జహీరాబాద్
సంతోష్ 70 ఎ/సి - గజ్వేల్
సాయిడీలక్స్ ఎ/సి - నర్సాపూర్
వెంకటేశ్వర - నారాయణఖేడ్
వెంకటేశ్వర ఎ/సి - తూప్రాన్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక
పావని 70 ఎ/సి - వెల్దుర్తి
లక్ష్మి ఎ/సి - శంకరంపేట్

రంగారెడ్డి జిల్లా
సాయిబాబా - శంకర్‌పల్లి

రాయచూరు జిల్లా
మిరజ్ సినిమాస్ - రాయచూరు
లక్ష్మీపిక్చర్‌ప్యాలెస్ - దేశాయ్‌క్యాంప్